


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :79 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ బుధవారం 24 డిసెంబర్ 2025

## సాధ్యమైనంత త్వరగా భారతదేశంతో సంబంధాలు మెరుగుపర్చుకోవాలి

**-ఇరు దేశాల మధ్య స్థిరత్వం కోసం వైరాన్ని వీడాలన్న రష్యా రాయబారి**



భారత్ - బంగ్లాదేశ్ ల మధ్య ఇటీవల ఉద్రిక్తతలు పెరిగిన విషయం విదితమే. అంతర్గత అశాంతితో పాటు ఇటీవలి రాజకీయ పరిణామాల నేపథ్యంలో భారత్ కు బంగ్లాదేశ్ దూరమవుతోంది. భారత్ పట్ల శత్రుభావంతో వ్యవహరిస్తోంది. ఇరుదేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ లోని రష్యా రాయబారి అలెగ్జాండర్ గ్రిగొరివిచ్ ఖోజిన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంతో శత్రుత్వం మంచిది కాదంటూ బంగ్లాదేశ్ కు హితవు పలికారు. వైరాన్ని వీడి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని సూచించారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటంలో భారత్ పాత్రను గుర్తు చేసుకోవాలని చెప్పారు.ఢాకాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఖోజిన్ మాట్లాడుతూ.. "భారత్ తో ఉద్రిక్తతలను ఎంత త్వరగా తగ్గించుకుంటే అంత మంచిది. 1971 లో బంగ్లాదేశ్ కు స్వాతంత్ర్యం వచ్చిందంటే కారణం భారతదేశం చేసిన సాయమేననే విషయం మర్చిపోవద్దు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అవసరమైన సాయం చేసేందుకు రష్యా సిద్ధంగా ఉంది. భారత్, బంగ్లాదేశ్, రష్యా.. మూడు దేశాలు కలిసి పనిచేస్తూ అభివృద్ధి సాధించాలి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించుకోవడం ఆసియా ప్రాంతంలో స్థిరత్వానికి దోహదపడుతుంది" అని వ్యాఖ్యానించారు.అదేసమయంలో భారత్, బంగ్లాదేశ్ ల ద్వైపాక్షిక సంబంధాల్లో రష్యా తలదూర్చాలని అనుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఇరు దేశాల మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతలు మరింత పెరగకూడదని రష్యా భావిస్తోందని, అవసరమైన పక్షంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు ముందుకు రావడానికి సిద్ధమని ఖోజిన్ స్పష్టం చేశారు.

## సీఐడీ విచారణకు హాజరైన మంచు లక్ష్మి



నిషేధిత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వ్యవహారంలో సినీ నటి మంచు లక్ష్మి హైదరాబాద్ లక్డీకాపూల్ లోని సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేయడానికి మంచు లక్ష్మి ఎంత మొత్తంలో పారితోషికం తీసుకున్నారు? కమీషన్ల రూపంలో ఎంత ఆదాయం పొందారు? అనే అంశాలపై సీఐడీ అధికారులు ప్రధానంగా ఆరా తీస్తున్నట్లు సమాచారం. అలాగే, ఆ యాప్‌ల ప్రమోషన్ ఒప్పందాలు ఎలా జరిగాయి, ఎవరెవరి ద్వారా సంప్రదింపులు జరిగాయన్న వివరాలను కూడా అధికారులు సేకరిస్తున్నారు.ఈ బెట్టింగ్ యాప్‌ల కేసు కొత్తది కాదు. గతంలో ఇదే వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా మంచు లక్ష్మిని విచారించింది. అప్పట్లో ఆమె ఆర్థిక లావాదేవీలపై, యాప్‌ల ప్రచారానికి సంబంధించిన ఒప్పందాలపై ఈడీ అధికారులు ప్రశ్నలు సంధించారు. మంచు లక్ష్మి మాత్రమే కాకుండా, ఈ కేసులో ఇప్పటికే పలువురు ప్రముఖ సినీ తారలు విచారణకు హాజరయ్యారు. విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్ రాజ్ వంటి స్టార్ నటులు గతంలో అధికారుల ఎదుట హాజరై తమ వివరణలు ఇచ్చిన విషయం తెలిసిందే.

నిషేధిత బెట్టింగ్ యాప్‌ల వల్ల యువత తప్పుదోవ పడుతోందన్న ఆరోపణల నేపథ్యంలో ఈ కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. సెలబ్రిటీల ప్రమోషన్లపై చట్టపరమైన చర్యలు కొనసాగుతుండటంతో, రాబోయే రోజుల్లో ఈ వ్యవహారంలో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

**-ఏవోబీ సరిహద్దులో లొంగిపోయిన 22 మంది మావోలు**

**-లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు**


**-లొంగిపోయిన మావోయిస్టులపై రూ.2.18 కోట్ల రివార్డు**



ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏఓబీ) ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒడిశా మల్కాన్‌గిరి జిల్లాలో 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు, ఆరుగురు ఏరియా కమిటీ సభ్యులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు.లొంగిపోయిన మవోయిస్టులు పోలీసులకు ఆయుధాలను అప్పగించారు. వీటిలో ఒక ఏకే-47, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, మూడు 303 రైఫిళ్లు, రెండు సింగిల్ షాట్ రైఫిళ్లు, అలాగే 14 ల్యాండ్‌మైన్‌లు ఉన్నాయి. పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ 22 మంది మావోయిస్టులపై మొత్తం రూ.2.18 కోట్ల రివార్డు ఉంది.

తాజా లొంగుబాటు ఏఓబీ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలకు భారీ ఎదురుదెబ్బ అని పోలీసు అధికారులు తెలిపారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ప్రకటించిన నేపథ్యంలో భద్రతా బలగాలు ఆపరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్ట వంటి ప్రత్యేక దాడులను ముమ్మరం చేశాయి. ఈ ఆపరేషన్లలో పలువురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో హతం కాగా, పెద్ద సంఖ్యలో మావోలు పోలీసుల ముందు లొంగిపోతున్నారు

## విశాఖ డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా విశాఖ



**-అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్న సీఎం**

**-వచ్చే రెండేళ్లలో ఏపీలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు ఉత్పత్తి చేస్తామని ప్రకటన**

**-లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయాలనేది ప్రభుత్వ ప్రణాళిక అన్న చంద్రబాబు**

**-క్వాంటం, ఏఐ, గ్రీన్ హైడ్రోజన్‌తో ఫ్యూచర్ రెడీ ఏపీ నిర్మాణమని వెల్లడి**

"క్వాంటం టాక్ బై సీఎం సీబీఎన్" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగం చేశారు. క్వాంటం టెక్నాలజీ, భారత విజ్ఞాన చరిత్ర, దేశ-రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక దిశపై సమగ్రంగా వివరిస్తూ, అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజెంటేషన్ ద్వారా క్వాంటం ప్రోగ్రామ్‌లోని కీలక అంశాలను వివరించిన సీఎం, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే.. భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతి**

25 ఏళ్ల క్రితమే ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేసిన చంద్రబాబు, అదే తరహాలో ఇప్పుడు క్వాంటం రంగంలోనూ ముందడుగు వేస్తున్నామని చెప్పారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే, భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతామని ప్రకటించారు. విజ్ఞానం భారతీయుల డీఎన్ఏలోనే ఉందని, క్రీస్తుపూర్వం 2500 నాటికే అర్బన్ ప్లానింగ్, జీరో ఆవిష్కరణ, అడ్వాన్స్డ్ అస్ట్రానమీ వంటి రంగాల్లో భారత్ ప్రపంచానికి దారి చూపిందని వివరించారు.

ఒకప్పుడు ప్రపంచ జీడీపీలో 40 శాతం వాటా భారత్‌దేనని, 'బంగారు పిచ్చుక'గా పేరొందిన దేశం ఇప్పుడు ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం తర్వాత టెక్నాలజీ ఆధారిత సేవల రంగంలో భారత్ విప్లవం సాధించిందని చెప్పారు. గూగుల్‌కు సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్‌కు సత్య నాదెళ్ల, ఐబీఎంకు అరవింద్ కృష్ణ వంటి భారతీయులే నాయకత్వం వహించడం దేశ ప్రతిభకు నిదర్శనమన్నారు.

**ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్**

ఏపీ అభివృద్ధి ప్రణాళికలను వివరించిన సీఎం, అమరావతిని నాలెడ్జ్ ఎకానమీ, క్వాంటం వ్యాలీగా, తిరుపతిని స్పేస్ సిటీగా, విశాఖను డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. వచ్చే రెండేళ్లలో అమరావతిలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తి ప్రారంభిస్తామని, లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం యువత ఆసక్తికి నిదర్శనమన్నారు.

**ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు**

క్వాంటం కంప్యూటింగ్ వైద్యం, విద్యుత్, వ్యవసాయం, వాతావరణ అంచనాలు, మెటీరియల్స్ డిస్కవరీ వంటి రంగాల్లో మానవాళికి విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు ఇస్తామని గతంలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసిన సీఎం.. క్వాంటం టెక్నాలజీ ద్వారా దీనిని ఎవరైనా అందిపుచ్చుకుంటే వారికి వందకోట్లు ఇస్తామన్నారు. 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్'ను భారతీయులు అందిపుచ్చుకోవాలని, ఏపీ ఏ టెక్నాలజీ విప్లవానికైనా నాయకత్వం వహిస్తుందన్నారు. విద్యార్థులు ఈ విజన్‌ను అందిపుచ్చుకుంటే భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైకుంఠ ద్వార దర్శనాలపై వదంతులు నమ్మొద్దు:



తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను భక్తులు నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. దర్శనాల షెడ్యూల్‌పై ఆయన స్పష్టతనిస్తూ, భక్తులు ఎలాంటి అపోహలకు గురికావొద్దని కోరారు.డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో ఈ-డిప్ టోకెన్లు ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆ మూడు రోజుల్లో టోకెన్లు లేని వారికి దర్శనం ఉండదని, అయితే జనవరి 2 నుంచి 8 వరకు సర్వదర్శనం క్యూలైన్ల ద్వారా దర్శించుకోవచ్చని తెలిపారు.టోకెన్లు లేని భక్తులు తిరుమలకు రావొద్దని చెప్పే అధికారం ఎవరికీ లేదని ఆయన తేల్చిచెప్పారు. దర్శనం లేనప్పటికీ, తిరుమల క్షేత్రానికి వచ్చే భక్తులను ఎవరూ అడ్డుకోరని భరోసా ఇచ్చారు. నకిలీ దర్శనం టికెట్ల అమ్మకాల వంటి ఘటనల నేపథ్యంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, భక్తుల రద్దీని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు బీఆర్ నాయుడు వివరించారు. మంత్రుల సబ్ కమిటీ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భక్తులందరూ టీటీడీ సూచనలు పాటిస్తూ సంయమనంతో వ్యవహరించి, ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకోవాలని ఆయన కోరారు

# ప్రజా పిర్యాదులతో కిటకిటలాడిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- జనవాణి ప్రతి సమస్యకు బాధ్యతాయుతమైన పరిష్కారం అందిస్తాం.-పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.**

అక్షర విజేత జీలుగుమిల్లి
ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమం ప్రజా పిర్యాదులతో కిటకిటలాడింది. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను ప్రత్యక్షంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.
జనవాణి కార్యక్రమానికి విచ్చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముందుగా రుద్రకోట రాజుగూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం టి. నర్సాపురంలోని శివాలయంలో స్వామివారిని దర్శించుకుని, అక్కడి నుంచి ర్యాలీగా జనవాణి వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.
వేదికపైకి చేరుకున్న అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజల నుంచి వచ్చిన వివిధ అంశాలపై అర్జీలను స్వీకరించారు. ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులను వెంటనే అప్రమత్తం చేసి, సమస్యలపై లోతుగా చర్చించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి పిర్యాదుకు స్పష్టమైన కాలపరిమితితో కూడిన నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఎమ్మెల్యే గారు ఖచ్చితంగా ఆదేశించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,
"ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన బాధ్యత. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి. జనవాణి వేదిక ప్రజలకు నమ్మకాన్ని కలిగించే వేదికగా ఉండాలి" అని అన్నారు.
ఈ కార్యక్రమంలో
జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,



గండమనగు రవికుమార్,
జనసేన మండల అధ్యక్షుడు అడపా నాగరాజు,పూనెం ఆదిత్య,
టీడీపీ రాష్ట్ర నాయకులు శీలం వెంకటేశ్వరరావు, జైవరపు శ్రీరామ్మూర్తి, జెడ్ల సత్యనారాయణ,
టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణ గౌడ్,నెల్లూరి వెంకట చలపతిరావు, పిన్నమనేని మధు, ఆచంట సూర్యనారాయణ, నాలి చక్రవర్తి, కంప సాటి రమేష్, నవీన్, పి. మధు
మరియు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మండలంలో ఆర్ఎస్కేల ద్వారా రైతులకు 50 టన్నుల యూరియా పంపిణీ



ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత : మండలంలో రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు 50 టన్ను యూరియా మంగళవారం పంపిణీ చేశారు.మండలంలో లింగంపర్తి స్టాక్ పాయింట్ నుండి లింగంపర్తికి 20 టన్నులు, పేరవరం రైతు సేవా కేంద్రం ద్వారా 10 టన్నులు,భద్రవరం రైతు సేవ కేంద్రం ద్వారా 10 టన్నులు,తిరుమాలి రైతు సేవా కేంద్రం ద్వారా 10 టన్నుల కార్డుల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేశారు.మండల వ్యవసాయ అధికారి ఏ వెంకట రాజేష్,లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్,నూకతాటి ఈశ్వరరావు, పెంటకోట శ్రీధర్,కర్రి సూర్య ప్రకాష్,దేగల సత్యనారాయణ,వేమగిరి ధర్మ రత్నం,కూనపురెడ్డి సుబ్బారావు, జిగటాపు సూరిబాబు,రైతులు పాల్గొన్నారు.

# బల్ల పంచాయితీలో ఆటోమేటిక్ ఎల్ఈడి బల్బులు పంపిణీ..



రామకుప్పం, అక్షరవిజేత:-
రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో నూతన వెలుగులు నింపడానికి ప్రవేశపెట్టిన ఆటోమేటిక్ ఎల్ఈడి బలుపులను మంగళవారం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మునస్వామి బల్ల పంచాయితీ లో పంపిణీ చేశారు, పంచాయతీ పరిధిలోని పరిధిలోని గ్రామాల్లో ఆటోమేటిక్ ఎల్ఈడి బల్బులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో ఇలాంటి ఆటోమేటిక్ ఎల్ఈడి బల్బులను అమర్చుకున్నట్లు వీటివల్ల పంచాయతీల విద్యుత్ బిల్లులు ఆదా కావడమే కాకుండా సందర్భానికి అనుసారం వీధిదీపాలం వెలగడం మరియు ఆగిపోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నాగభూషణం స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు మునిరత్నం, శ్రీనివాసులు, హనుమంతు, ఎర్రప్ప ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తోట మల్లికార్జున రావు జన్మదిన వేడుకలు

**మండలంనేని చరణ్ తేజ, సాయినాథ్ నేతృత్వంలో సత్కారం**





చిలకలూరిపేట అక్షర విజేత
రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే జనసేన పార్టీ యువ నాయకులు మండలంనేని చరణ్ తేజ, ఇంటర్నేషనల్ టొబాకో ఎక్స్పోర్ట్ డైరెక్టర్ మండలంనేని సాయినాథ్ ఆధ్వర్యంలో తోట మల్లికార్జున రావు జన్మదిన వేడుకలు జరిగాయి.చరణ్ తేజ వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జనసైనికులు, మిత్రుల సమక్షంలో మల్లికార్జున రావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చరణ్ తేజ, సాయి మాట్లాడుతూ మల్లికార్జున రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం చరణ్ తేజ,సాయినాథ్
ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చరణ్ టీం, జనసేన సైనికులు, అభిమానులు ఉన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం.

అక్షర విజేత అరకులోయ..
అరకు వ్యాలీ మండలం కేంద్రంలో కంఠ బంప్స్ గుడ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం, తరగతి గదుల్లోకి వెళ్లి ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలు విద్య పై ఆరా తీశారు. పాఠశాలలో ఏమైన సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వాచ్ మెన్, ఏఎన్ ఏం, ఒక కమాటి, నియమించాలని మరుగుదొడ్లు అరకోరగా ఉందని రన్నింగ్ వాటర్ సమస్య పరిష్కరించాలని తరగతి గదులు పెంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు హాస్టల్ వార్డెన్ మరియు పాఠశాల సిబ్బంది తెలిపారు, పాఠశాలలో ఉన్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని ఆయన అన్నారు,విశిష్టమైన స్థానం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేలా నాణ్యమైన విద్య అందించాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ సమాజం పై అవగాహన ఇతరులతో మాట్లాడే తీరు పెద్దలను గౌరవించడం వ్యక్తిగత పరిశుభ్రత చేతిరాత తదితరాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు చాలా నైపుణ్యాలు ఓపిక అవసరమని ఎస్టీ కమిషన్ సభ్యుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అరుకు వేలి మండల సర్పంచ్ పోరాం మాజీ అధ్యక్షులు. మాజీ సర్పంచ్ వంతాల పూర్ణ,టిడిపి నేత మాజీ ఎంపీటీసీసభ్యుడు.కిల్లో కుమార్ మాడగడ పంచాయతీ వార్డు సభ్యుడు.వంతాల డేవిడ్ పెదలబుడు పంచాయతీ వార్డు సభ్యులు. లబుడు బారికి లక్ష్మణ్, గొల్లోరి స్వామి రాజు,మాడగడ పంచాయతీ పీసా కమిటీ సభ్యుడు కిరణ్,టిడిపి పార్టీ గ్రామ కమిటీఅధ్యక్షుడు.లక్ష్మీపతి, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా తోట మల్లికార్జునరావు జన్మదిన వేడుకలు

**-గూడూరు సుబ్బారావు ఆధ్వర్యంలో వేడుకలు**



గుంటూరు అక్షర విజేత
తోట మల్లికార్జునరావు జన్మదిన వేడుకలు గుంటూరు నగరంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. బ్రాడీపేట 4/14 లైన్‌లోని మహిళల ప్రత్యేక షోరూమ్ 'వంశిక' ఓల్డ్ ఈ కార్యక్రమం జరిగింది.
గూడూరు సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు.తోట మల్లికార్జునరావు స్వయంగా కేక్ కట్ చేసి తన పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా షోరూమ్ సిబ్బంది మరియు అభిమానులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిత్రులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని మల్లికార్జునరావు కి ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

# పాస్పోర్ట్ పోయింది

అక్షర విజేత, విశాఖపట్నం
నా పేరు డొంక కృష్ణ, స/ఓ వెంకటరావు, డిసెంబర్ 9 2025 న విశాలాక్షినగర్ బస్సు స్టాప్ దగ్గర నా బ్యాగ్ తో పాటుగా పాస్ పోర్ట్ ( పాస్ పోర్ట్ నెంబర్: %జీ%7940374) పోయింది. దయచేసి మీకు ఎవరికైనా దొరికితే ఈ క్రింది అడ్రెస్సులో అందజేయండి చలపతినగర్, విశాలాక్షినగర్, డోరు నెంబర్ 10-304/6, విశాఖపట్నం -530043. %ూష్త్రశీఅవ: 8498068124

# నూతన ఎస్ఐను కలిసిన బీజేపీ నాయకులు



ప్యాపిలి (అక్షర విజేత):
స్థానిక పరిధిలోని జలదుర్గం పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ డి. అనిల్‌కుమార్‌ను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కే.బి. దామోదర్ నాయుడు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కే.సి. మద్దిలేటి, బీజేపీ మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తోట మల్లికార్జునరావు జన్మదిన వేడుకలు



చిలకలూరిపేట అక్షర విజేత
తోట మల్లికార్జునరావు జన్మదిన వేడుకలు ప్రైమ్ 9 ప్రతినిధి ఎం. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు చేత కేక్ కట్ చేయించి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు మీడియా ప్రతినిధులు రాజు న్యూస్ గూడూరి సుబ్బారావు,మహా టీవీ ప్రతినిధి వాసు, బ్రేకింగ్ న్యూస్ ఇమ్మడి సురేంద్ర, సిటీ 24/7 ప్రతినిధి రవికిరణ్,విడుదల మల్లి, బత్తిని గణేష్, గుండెచప్పుడు ప్రతినిధి గుంటుపల్లి రవి తదితరులు ఉన్నారు.వేడుకకు విచ్చేసిన వారందరూ మల్లికార్జునరావుకు శాలువాలతో సత్కరించి ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ఘనస్వాగతం

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సోమవారం భీమవరంలో అటల్ - మోదీ సుపరిపాలన యాత్రలో పాల్గొని, ఉండి బైపాస్ రోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రత్యేక ఛాపర్ లో పెద్దఅమీరంలో ఏర్పాటుచేసివున్న హెలిపాడ్ కు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు తో కలిసి చేరుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జడ్పీ చైర్మన్ గంటా పద్మ శ్రీ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీ%శీ% అస్మి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, తాడేపల్లిగూడెం, నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ లు బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, టిడిపి నాయకుడు మెంటే పార్థసారథి, జిల్లా నాయకులు, స్థానిక నాయకులు పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.



# అరకు వ్యాలీలో ప్రశాంతంగా పెసా మండలకమిటీ సభ్యుల ఎన్నిక

అక్షర విజేత అరకులోయ..
అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం పెసా కమిటీ సభ్యుల ఎన్నిక అత్యంత ప్రశాంతంగా జరిగింది అరకులోయ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో మండలానికి చెందిన 14 పంచాయతీల పెసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొని మండల కమిటీని ఎన్నుకున్నారు మండల పెసా కమిటీ అధ్యక్షుడిగా బొండం పెసా కమిటీ అధ్యక్షుడు సుంకరి ఆనందరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా గౌరవ అధ్యక్షులుగా పొద్దు బాలదేవ్ ఎన్నుకోబడ్డారు అలాగే ప్రధాన కార్యదర్శిగా కిల్లో జగన్నాథం ఉపాధ్యక్షులుగా మోస్య రంజిత్ కుమార్ కోశాధికారిగా కిల్లో మహేష్ ఎన్నికయ్యారు అదేవిధంగా జాయింట్ సెక్రటరీగా పాంగి రవికుమార్ ఎన్నికయ్యారు ఇంకా కార్యవర్గ సభ్యులుగా కొర్రా జగబంధు,పాంగి నాగేశ్వరరావు, తామల అప్పారావు, కొర్రబోడన్న,జె వినయ్,పి మిన్ను, ఎస్ సంతోషం, కె దేవదాస్, మల్లన్న, నర్సింగరావు, కె కామేష్, కె అర్జున్, తదితరులు ఎన్నికయ్యారు ఈ కమిటీ ఎన్నికలలో మండలానికి చెందిన112మంది పెసా కమిటి సభ్యులు పాల్గొన్నారు



# గోతుల రహదారికి చెక్
# ఏడేళ్ల నిరీక్షణకు తెర

**రూ.3 కోట్ల నిధులతో పనులు ప్రారంభం**
**ఎన్నికల హామీ నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ఏడేళ్లుగా ప్రజలను అష్టకష్టాలకు గురిచేసిన తాడేపల్లిగూడెం ప్రధాన రహదారి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. తణుకు నుంచి ఏలూరు వైపు వెళ్లే కీలక స్టేట్ హైవేపై రూ.3 కోట్ల నిధులతో రహదారి పనులు ప్రారంభం కావడంతో పట్టణ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.తాడేపల్లిగూడెం పట్టణ పరిధిలోని సాక్షి దినపత్రిక కార్యాలయం నుంచి బాదంపూడి నయరా పెట్రోల్ బంక్ వరకు చేపట్టిన రహదారి పనులను ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ స్వయంగా పర్యవేక్షించారు. పనులు ఆలస్యం కాకుండా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.
ఏడేళ్లుగా గోతులుమయంగా మారిన ఈ రహదారి వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు ప్రాణాలు కోల్పోయారు. వాణిజ్య కేంద్రంగా పేరుగాంచిన పట్టణంలో ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్ద ఉల్లి మార్కెట్ ఉండటంతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి వందలాది లారీలు రోజూ రాకపోకలు సాగిస్తుంటాయి. రహదారి దుస్థితి కారణంగా లారీలు, భారీ వాహనాలు మధ్యలోనే ఆగిపోవడం, ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడటం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితుల్లో హైదరాబాద్, విశాఖపట్నం వంటి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, విద్యార్థులు బైపాస్ రోడ్డులో బస్సులు ఎక్కాల్సి రావడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలోకి ఎక్స్‌ప్రెస్ బస్సులు రాకపోవడంతో ఆర్టీసీ సేవలు కూడా ప్రజలకు అందని ద్రాక్షలా మారాయి. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు అత్యంత ఇబ్బందులు పడ్డారు.
గత సాధారణ ఎన్నికల్లో ఈ రహదారే ప్రధాన ఎన్నికల అంశంగా నిలిచింది. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అసెంబ్లీలో ఈ అంశాన్ని పదే పదే లేవనెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి రహదారి దుస్థితిని తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా చొరవ చూపారు. ఫలితంగా రూ.3 కోట్ల నిధులు విడుదలై రహదారి పనులకు మార్గం సుగమమైంది.
కాంట్రాక్టర్ ముందుకు రాకపోయిన సమయంలో కూడా ఎమ్మెల్యే స్వయంగా బాధ్యత తీసుకుని,



పనులకు ఎలాంటి ఆర్థిక ఆటంకం లేకుండా భరోసా ఇచ్చి పనులు ప్రారంభింపజేయడం విశేషం. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా ఆయన చూపిన పట్టుదల పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.
ఈ రహదారి పూర్తయితే రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గడంతో పాటు వాణిజ్య, రవాణా కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయని అధికారులు భావిస్తున్నారు. ఏడేళ్లుగా ప్రజలను వెంటాడిన సమస్యకు పరిష్కారం లభించడంతో ప్రజలు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## మంత్రాలయంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ. సిరి, మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి.





అక్షర విజేత మంత్రాలయం
అనంతరం ప్రత్యేక అవసరాల పిల్లల అభివృద్ధి కోసం ఏర్పాటు చేయనున్న“భవిత సెంటర్” భూమి పూజ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.
భవిత సెంటర్ ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లలకు విద్య, శిక్షణ, థెరపీ సేవలు అందించి ఆత్మవిశ్వాసంతో సమాజంలో నిలబడే అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు టిడిపి ఇన్చార్జ్ జడ్పీ హైస్కూల్ రామచంద్ర నగర్‌లో శానిటేషన్ పరిస్థితులు ఎమ్మిగనూరు రోడ్డు హౌసింగ్ కాలనీ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. లోపాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తిని, భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించి రుచి చూసారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందాల్సిందేనని స్పష్టం చేశారు. మంత్రాలయం నియోజకవర్గంలో భవిత సెంటర్ ఏర్పాటు సంక్షేమ పాలనకు నిదర్శనంగా ప్రతి ఒక్కరి జీవితానికి విలువ ఇచ్చే ప్రభుత్వ ఆలోచనకు ప్రతీకగా నిలవనుంది. ఈ కార్యక్రమాల ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లల తల్లిదండ్రుల్లో భరోసా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకంమరింత బలపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వస్తు సేవలు వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: డాక్టర్ డి సునీత.

## -ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం.

ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత: వస్తు సేవలు వినియోగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత అన్నారు.జాతీయ వినియోగ దారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ అధ్యక్షతన వస్తు సేవల వినియోగం పై కళాశాల వాణిజ్య విభాగ అధ్యాపకులు వి. రామ రావు , డా. బంగార్రాజు అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఒక దేశం ఆర్థిక వ్యవస్థలో వినియోగదారులు కీలక పాత్ర వహిస్తారని, తయారు అయ్యే వస్తువులు కానీ, సేవలను వినియోగదారులు వాడకుంటే , ఉత్పత్తిదారులకు ఉత్పత్తి చేయడానికి ప్రేరణనే ఉండదని అన్నారు. ఆర్థిక రంగం, వ్యాపార రంగం , ప్రచార రంగాలలో వినియోగ దారుడు కీలక భూమిక పోషిస్తాడని అటువంటి వినియోగ దారుని హక్కులు పరిరక్షించే భాద్యత కంపెనీలు, వస్తు ఉత్పత్తి సంస్థల పై ఉందని అన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం భారతదేశంలో 1986 డిసెంబర్ 24న అమల్లోకి వచ్చిందని అన్నారు. ఆ రోజు నుంచి ప్రతి సంవత్సరం డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారని అన్నారు.సాంకేతికత పెరగడంతో డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు, టెలి మార్కెటింగ్ తదితరాలు అందుబాటులోకి వచ్చాయని ,దీంతో వినియోగదారుల కోసం కేంద్ర ప్రభుత్వం పాత చట్టం స్థానంలో 2019లో కొత్త రక్షణ చట్టం రూపొందించింది అన్నారు. 2020 జులై 20 నుంచి ఇది దేశమంతటా అమల్లోకి వచ్చిందని. ‘వినియోగదారుడా మేలుకో’ అనే నినాదంతో వినియోగదారుల వ్యవహారాలు ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందని విద్యార్థులు ఈ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు . ఈ కొత్త చట్టంలో ఈ కామర్స్ నిబంధనలు తీసుకురావడంతో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలకు కూడా ఇది వర్తించనుందని అన్నారు. జిల్లా స్థాయిలో కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిషన్ ఉంటుందని , వస్తు సేవల్లో లోపాలు జరిగితే ఈ కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని, న్యాయవాది సాయం లేకుండా నేరుగా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు.రూ.5 లక్షలు విలువైన వస్తుసేవల వరకు సంబంధించిన కేసులలో ఎలాంటి కోర్టు ఫీజు చెల్లించనక్కర్లేదని, చట్ట ప్రకారం కేసు నమోదైన 120 రోజుల్లోపు తీర్పులు వెలువరిస్తారని వివరించారు. జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పుపై అసంతృప్తి ఉంటే రాష్ట్ర కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని దేశంలో ఎక్కడ వస్తువు కొన్నా, ఎక్కడ సేవా లోపం ఉన్నా ఆ వినియోగదారుడు నివసించే లేదా ఉద్యోగం చేసే జిల్లా కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని , .రూ. 50 లక్షలు విలువైన వస్తుసేవలకు సంబంధించిన కేసుల వరకు జిల్లా స్థాయిలో విచారిస్తారని రూ. 50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు విలువజేసే కేసులను రాష్ట్ర కమిషన్‌లో విచారిస్తారని,రూ. 2 కోట్ల విలువ





కన్నా పైన ఉంటే జాతీయ వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాలని తెలియజేశారు. విద్యార్ధులందరు మోసపోకుండా వినియోగ దారుల హక్కుల పై అవగాహన కలిగి తోటి వారికి కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు, కె. సురేష్. డా. శివప్రసాద్. డా. ఎస్కే మదీనా, వీరభద్ర రావు, శ్రీలక్ష్మి,డా. కె,మేరి రొసిలిన పుష్పా సతీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు తోట మల్లికార్జున రావు జన్మదిన వేడుకలు - వృద్ధాశ్రమంలో అన్నదానం



చిలకలూరిపేట అక్షర విజేత
ఏపీయూడబ్ల్యూజేకుటుంబ సభ్యులు, ప్రముఖ పాత్రికేయులు తోట మల్లికార్జున రావు జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో కమిటీ సభ్యులు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక స్పృహతో తమ సహచర పాత్రికేయుని పుట్టినరోజును ఇలా వృద్ధుల మధ్య జరుపుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.
ముఖ్య అతిథులు షేక్ మస్తాన్ వలి,ఆలపాటి ఆంజనేయులు చేతుల మీదగా పంపిణీ
ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, మాజీ అధ్యక్షులు,ఆలపాటి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరి చేతుల మీదుగా వృద్ధులకు అన్నదాన పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మల్లికార్జున రావు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయన వృత్తిపరంగా, వ్యక్తిగతంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సేవా కార్యక్రమంలో ఏపీయూ డబ్ల్యూజే పల్నాడుజిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కమిటీ సభ్యులు అడపా అశోక్ కుమార్,సెక్రెటరీ షేక్ దరియావలి, నాదెండ్ల సుందర బాబు, కొండెపాటి రమేష్,వై. రవి కిరణ్ ,నరసింహల శ్రీకాంత్ మరియు తదితరులు ఉన్నారు

# గొల్లపల్లిలో ‘రైతన్న మీకోసం’: వచ్చే ఏడాది నాటికి వెలుగొండ జలాలు

**- ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి -గ్రీన్ ఫీల్డ్ హైవే ని గత ప్రభుత్వం అడ్డుకొని తర్లుపాడు మండల అభివృద్ధి కుంటు పడేల చేసింది ఎమ్మెల్యే కందుల**

తర్లుపాడు : రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటిని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అన్నారు. తర్లుపాడు మండలం గొల్లపల్లి పంచాయితీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘రైతన్న మీకోసం’ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.మన పూర్వీకులు ఆరికలు, కొర్రలు, సజ్జలు, జొన్నలు వంటి తృణధాన్యాలను సాగు చేయడం వల్ల ఎంతో ఆరోగ్యంగా, దృఢంగా ఉండేవారని ఎమ్మెల్యే గుర్తుచేశారు.తృణధాన్యాల సాగుకు పెట్టుబడి తక్కువని, రైతులు వీటిపై దృష్టిపెట్టాలనికోరారు.కూటమిప్రభుత్వంతృణధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా చిన్నపాటి పరిశ్రమల స్థాపనకు సబ్సిడీలు ఇచ్చి రైతులను ఆర్థికంగా బలోపేతంచేస్తామన్నారు.ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహిస్తూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులుసద్వినియోగంచేసుకోవాలనిపిలుపునిచ్చారు.తర్లుపాడు మండలానికి వెలుగొండ జలాలు తెచ్చేందుకు తాము చేసిన పోరాటాన్ని ఎమ్మెల్యే వివరించారు. వచ్చే ఏడాది లోపు వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి, రైతులకు సాగునీరు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.మార్కాపురం ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం పట్ల గొల్లపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి గ్రామ ప్రజలుపాలాభిషేకంనిర్వహించారు.అనంతరం ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ జడ్పిటి సి రావి బాషాపతి రెడ్డి టిడిపి మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య, క్లస్టర్ ఇంచార్జీ మేకల వెంకట్, చింతలపూడి వెంకటేశ్వర్లు, వేసేపోగు జాన్, కొలగట్ల నారాయణ రెడ్డి, సానికొమ్ము కోటిరెడ్డి, ఐ టీడీపీ మండల ఉపాధ్యక్షుడు దాసు,








ఈర్ల వెంకట య్య, నంద్యాల కాశయ్య, నంబుల లక్ష్మయ్య, పసల వెంకటేశ్వర్లు, గుర్రపుశాల నరసింహ, కందుల చిట్టిబాబు, నాగ తిరుపతయ్య షేక్ ఖాసీం వలి, వ్యవసాయ శాఖ అధికారులు , రైతులు పాల్గొన్నారు.

# పాపయ్య కాలనీని పరిశీలించిన ఎన్విరాన్ మెంట్ అధికారులు

ఆలమూరు, : మండల కేంద్రమైన ఆలమూరు పాపయ్య కాలనీని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎమ్. బి.ఎస్.శంకర్రావు, ఏఈ శ్రీ ఫణీత పరిశీలించారు. రైస్ మిల్లుల కాలుష్యంతో నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నామని, శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులతో బాధపడుతున్నామని కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదుపై పరిశీలనకు వారు వచ్చారు. కాలనీ వాసులతో మాట్లాడి వారి ఇబ్బందులన్నీ తెలుసుకున్నారు. పలు గృహాలకు వెళ్లి కాలుష్యం వల్ల వెలువెత్తిన దుమ్ము, ధూగరలను పరిశీలించారు. శ్వాస కోశ వ్యాధులతో బాధపడుతున్న మహిళలు తమ ఆవేదనను వారి వద్ద వ్యక్తం చేశారు. కొందరు చర్మ వ్యాధులతో బాధపడుతున్న తీరును సైతం వివరించారు. తమకు న్యాయం చేయాలని కాలనీవాసులు అధికారులను కోరారు. మొత్తం అన్ని అంశాలు పరిశీలించామని, ఉన్నతాధికారులకు నివేదిస్తామని అధికారులు తెలిపారు.

## ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం: సబ్ కలెక్టర్ హిమవంశీ

కందుకూరు,
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘100 డేస్ యాక్షన్ ప్లాన్’లో భాగంగా కందుకూరు సబ్ కలెక్టర్ డి. హిమవంశి మంగళవారం స్థానిక ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను, పరీక్షలకు వారి సన్నద్ధతను స్వయంగా పరిశీలించారు.
పాఠశాలలో జరుగుతున్న ఇంగ్లీష్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థుల ప్రశ్నాపత్రాలను మరియు వారు రాస్తున్న సమాధాన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల చేతిరాత, ప్రెజెంటేషన్ మరియు సమాధానాల సరళిపై టీచర్లకు పలు సూచనలు చేశారు.
తాను సందర్శించిన సమయంలో విద్యార్థుల పరీక్షకు అంతరాయం కలగకుండా చూసేందుకు, తాను కేటాయించిన సమయాన్ని అదనంగా విద్యార్థులకు ఇవ్వాలని అక్కడి ఇంగ్లీష్ ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదివి, పక్కా ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు. ముఖ్యంగా కఠినమైన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి, మంచి గ్రేడ్లు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.సబ్ కలెక్టర్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను వినియోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం ఎంఈఓ 2 కే సుబ్బారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి , ఫస్ట్ అసిస్టెంట్ ఎం రమణయ్య , స్టాఫ్ సెక్రటరీ చిత్తూరు వెంకటేశ్వర్లు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎస్ మాధవ రెడ్డి, కే రాంబాబు , ఐ వి బి మురళీధర్ రావు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.?

# ఘనంగా రవిరామ్ కిరణ్ జన్మదిన వేడుకలు

కడియం

తెలుగుదేశం పార్టీ యువ నాయకులు టీడీపీ వైద్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రూడా చైర్మన్ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. నిరంతరం పేదల కొరకు చేస్తున్న సామాజిక సేవలను కొనియాడారు. గోరంట్ల రవిరామ్ కిరణ్ గారి పుట్టినరోజు సందర్బంగా ఏర్పాటు చేసిన జిఎస్ఆర్ ఫౌండేషన్, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 100 మంది రక్తధానం చేశారు. ఈ సందర్బంగా డాక్టర్ రవిరామ్ కిరణ్ మాట్లాడుత నా పుట్టినరోజు సందర్బంగా మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్బంగా ఏర్పాటు చేసిన రక్తదానం కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా నాన్నగారి ఆశయంతో పెదనాన్న రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సేవ స్ఫూర్తితో గోరంట్ల శాంతారావు ఫౌండేషన్ స్థాపించి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సమస్యలతో చదువుకి దూరమవుతున్న విద్యార్థులకు స్కూల్ ఫీజులు, క్రీడాకారులకు, చిరు వ్యాపారులకు, వృద్ధులకు, అనేక మందికి వివిధ కారణాలతో ఇబ్బంది పడుతున్న ఎంతో మందికి ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అలాగే ఇద్దరు వృద్దులకు తోపుడు బండ్లు, గొడుగులను రూరల్ మండల అధ్యక్షులు మత్సేటి శివప్రసాద్ ఆధ్వర్యంలో రవిరామ్ కిరణ్ అందించారు. అనంతరం గోదావరి గట్టు వద్ద గల గౌతమీ జీవకారుణ్య సంఘంలో పంతం వీర నరేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందులో చిన్నారులతో కలిసి





భోజనం చేశారు. ఈ వేడుకలలో ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ, నగర ప్రముఖులు, టీడీపీ నాయకులు మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దోసాలమ్మ కాలనీలో ఘనంగా మాజీ మంత్రి పుట్టినరోజు వేడుకలు.

కడియం వైయస్సార్ పార్టీలో కష్టపడే మనస్తత్వం గల వ్యక్తులలో చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ ముఖ్యుడని కడియం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు సతీష్ చంద్ర స్టాలిన్ అన్నారు. కడియం మండలం, కడియపులంక దోసలమ్మ కాలనీలో తూర్పుగోదావరి జిల్లా రైతు విభాగం జనరల్ సెక్రెటరీ ఈలి గోపాలం ఆధ్వర్యంలో మాజీ మంత్రి, జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా సతీష్ చంద్ర స్టాలిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ సభ్యులు నుండి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గా శాసనసభ్యులుగా ఒక మంత్రి స్థాయికి ఎదిగినటువంటి వ్యక్తి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అని అన్నారు. పార్టీ విషయంలో క్రమశిక్షణతో పాటు నిబద్ధత తో పనిచేసే వ్యక్తి మన చెల్లిపోయిన వేణుగోపాల్ అని ఆయన తెలిపారు. ఈలి గోపాలంతో పాటు ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. కేకు కటింగ్ అనంతరం వృద్ధులకు బట్టలు, దుప్పట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల సెక్రెటరీ మార్గాన్ని బలరాం, శాఖ కిరణ్ కుమార్, మోటకు మునియా, గుత్తుల అబ్బులు,దాసరి శ్రీనివాసరావు, ఆలమూరు శ్రీను, రెడ్డి శ్రీను,చీకట్ల మాచరయ్య,బొచ్చే సందీప్, గాడి శ్రీను, కాండ్రేగుల సత్యనారాయణ,గట్టి శ్రీను, ఇలి నాగేశ్వరరావు, ఆకులు సూర్య చంద్రరావు తదితరులు పాల్గొన్నారు





# పారిశుధ్య కార్మికులకు క్రిస్మస్ కానుక అందించిన పొడపాటి సుధాకర్







ఉలవపాడు, :క్రిస్మస్ పండుగ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కార్మికులు సేవలను గుర్తించి ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు నగదు సహాయం అందించాలని భావించారు. ఆయన సూచనలతో టీడీపీ నాయకులు పొడపాటి సుధాకర్ మంగళవారం 13 మంది కార్మికులకు ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు చొప్పున నగదు అందించారు. క్రిస్మస్ పండుగను కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు, పొడపాటి సుధాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, నాయకులు కన్నా ప్రసాదు, సుంకర చెంచురామిరెడ్డి, చిట్టాప్రభాకర్ రెడ్డి, ద్వారం స్వామి శేఖర్ రెడ్డి, సంకె పాలచంద్రరావు, స్టూడియో వాసు, సుధాకర్, పున్నేపల్లి శీను, గోపాల్ మర్రిబోయిన వెంకయ్య, బ్రహ్మయ్య, కృష్ణ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ గాయత్రి విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుక మహోత్సవ-2025 పోస్టర్ ను ఆవిష్కరించిన చైర్మన్ రామకృష్ణ రావు





కందుకూరు, శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ రామకృష్ణారావు మహోత్సవ్ 2ఖ25 పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోత్సవ్ 2ఖ25 కార్యక్రమం 2026 జనవరి 10వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగనున్న ఈ మహోత్సవ - 2ఖ25 విద్యార్థుల ప్రతిభకు అద్భుత వేదికగా నిలవనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంప్రదాయ సాంస్కృతిక ప్రదర్శనలు, పాశ్చాత్య నృత్యాలు, సంగీత కార్యక్రమాలు, వివిధ వినోదాత్మక అంశాలు సమ్మిళితంగా ఉండబోతున్నాయని చెప్పారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి సాంస్కృతిక అవగాహనను విస్తరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. మహోత్సవ్ 2ఖ25 విద్యార్థులు,



తల్లిదండ్రులు, అతిథులకు మరపురాని అనుభూతిని అందించేలా ఘనంగా నిర్వహించబడుతుందని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ భరద్వాజ్ మరియు అన్ని క్యాంపస్‌ల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన - ఎమ్మెల్యే ఉగ్ర

వెలిగండ్ల, : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా మంగళవారం వెలగపూడి లోని సీఎం కార్యాలయము నందు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఉగ్ర , నాపై నమ్మకంతో ప్రకాశం జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. తదుపరి సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, ప్రకాశం జిల్లాలో లీడర్స్ అందరినీ సమన్వయ పరుచుకుంటూ పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే స్థానిక సంస్థలఎలక్షన్లలో పార్టీ విజయాలకు కృషి చేయాలని చంద్రబాబు సూచించారు. ఈయన వెంట చంద్రబాబును కలిసిన వారిలో ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామలకాశిరెడ్డి, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మరియు తదితర పార్టీ నాయకులు ఉన్నారు.



# కేజీబీవీలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం





వలేటివారిపాలెం కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం మండలం లోని కేజీబీవీ, కొండ సముద్రం గ్రామంలో లో బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు సూపర్వైజర్ సునీత మేడం అధ్యక్షతన సిడిపిఓ కే ఉషారాణి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన అనేక నష్టాలు కలుగుతాయని కావున బాలికలు ఈ విషయాలపై అవగాహన పెంచుకొని తమ తల్లిదండ్రులకు కూడా తెలియజేసి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు 2006 బాలలపై జరిగే వేధింపుల నిరోధక చట్టం 2012 బాలల హక్కుల గురించి ప్రిన్సిపల్ అరుణ మేడం గారు వివరించారు అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 %ూూ% 112 హెల్ప్ లైన్ నెంబర్ గురించి సూపర్వైజర్ సునీత మేడం ఎం ఎస్ కే వివరించడం జరిగింది తదుపరి బాలికల చేత కొండ సముద్రంలో కమ్యూనిటీ చేత బాల్యవివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగినది ఈ కార్యక్రమానికి కేజీబీవీ ఉపాధ్యాయులు కొండ సముద్రం స్కూల్ మాస్టర్ గోపాల రెడ్డి ఏఎన్ఎం ఎంఎస్ కే ఆశ అంగన్వాడి వర్కర్ శిరీష శిరోమణి అంగన్వాడీ హెల్పర్స్ పద్మ నయోమి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కొండ సముద్రం అంగన్వాడి సెంటర్లో సెమీ క్రిస్మస్ వేడుకలు





వలేటూరి పాలెం కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం మండలం కొండ సముద్రం టు అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడీ వర్కర్ శిరీష అధ్యక్షతన జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో సిడిపిఓ కే ఉషారాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభువైన యేసు క్రీస్తు జన్మదిన లోకానికి వెలుగు తీసుకువచ్చిందని ఆయన జన్మదినం జరుపుకోవాలని ప్రపంచ మానవాళికి మహోదయమైన రోజు అని సిడిపిఓ ఉషారాణి మేడం గారు అన్నారు సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ క్రీస్తు జన్మించడం వల్ల ప్రపంచానికి వెలుగు వచ్చినదని బోధనలు ఆచరణీయమని శాంతి దయ కరుణ ప్రేమ కలిగి తోటి వారి పట్ల మసులుకోవాలని క్రీస్తు జీవిత సందేశం ద్వారా అందించారు అని అన్నారు క్రీస్తు జన్మదిన పాటలను శ్రావ్యంగా అనిపించి క్యాండిలైట్ సర్వీస్ నిర్వహించారు ఆశిస్సులు ఎల్లవేళలా నిండుగా మెండుగా కుమ్మరింపబడాలని మెరుగైన ప్రజా సేవలు అందించాలని ఆకాంక్షించారు అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి ప్రభువైన ఏసుక్రీస్తు లోకానికి వెలుగు తెచ్చిన సంకేతంగా ఒకరితో ఒకరు వెలుగులు పంచుకొని ప్రేమాభిమానాలు పంచుకోవాలని తెలియజేశారు అనంతరం చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా పాటలు డాన్సులతో అలరించారు చిన్నారులకు మిఠాయిలు అందజేశారు ఈ కార్యక్రమానికి సిడిపిఓ కే ఉషారాణి మేడం గారు సూపర్వైజర్స్ సునీత ఎం ఎస్ కె స్కూల్ హెడ్మాస్టర్ గోపాలరెడ్డి సార్ ఏఎన్ఎం ఆశ అంగన్వాడి వర్కర్స్ శిరోమణి శిరీష అంగన్వాడి హెల్పర్స్ పద్మ నయోమి గ్రామస్తులు చిన్నారులు ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు

# కొండ సముద్రం జెడ్ ఉప్పలపాడు పొలంపిలుస్తుంది

మండలం లోని కొండసముద్రం మరియు జెడ్. ఉప్పలపాడు రైతుసేవ కేంద్రం లో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్నీ మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి నిర్వహించారు. స్థానిక రైతు పోగాకు పంటను పరిశీలించి విచక్షణారహితంగా పురుగు, తెగుళ్ళ మందుల వాడకం వలన పర్యావరణ కలుష్యం అవ్వడమేకాక, పురుగులలో, మందులు తట్టుకొనే శక్తి



పెరిగి, రైతులకు నష్టం కలుగుతుంది. వీటికి పురుగులను అదుపులో ఉంచే మిత్ర పురుగులు నశించి పురుగు ఉధృతి ఎక్కువ అవుతుంది. ఇటీవల కాలంలో, ఎగుమతి చేయబడు పొగాకు లో పురుగు మందుల అవశేషాల సమస్య ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకొన్నది. ఈ సమస్యలను అధిగమించడానికి అధిక దిగుబడి సాధించడానికి సమగ్ర సస్యరక్షణను పాటించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు . ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది కే రవి, హరికృష్ణ రెడ్డి , గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నెలరోజుల జాబ్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సు విద్యార్థులు

కందుకూరు, :టీ.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కందుకూరు నందు నిర్వహించబడుతున్న మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్సు కు చెందిన విద్యార్థులు కందుకూరు పట్టణంలోని వివిధ ఆసుపత్రుల్లో ఒక నెల పాటు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రణవి హాస్పిటల్, హరిణి హాస్పిటల్, కోటారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు సంకల్ప హాస్పిటల్ లలో శిక్షణ పొందారు. ట్రైనింగ్ పూర్తి చేసిన అనంతరం సంబంధిత ఆసుపత్రుల వారిచే విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయబడినాయి. విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి అవసరమైన ప్రాయోగిక శిక్షణను అందిస్తూ ప్రత్యేక సహాయ సహకారాలు అందించినందుకు ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలకు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కే. నాగూర్ వలి కృతజ్ఞతలు తెలిపారు

